నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
20 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా

## గెలుపు గుర్రాల కోసం...
# చంద్రబాబు వేట..!!



- సర్వే ప్రకారం అభ్యర్థుల ఎంపికంటోన్న చంద్రబాబు
- చరిస్మా ఉన్న జూనియర్లు, సీనియర్ల నేతల వడపోత
- సామాజిక సమీకరణమే లక్ష్యం అడుగులు
- సర్దుబాట్లపై టిడిపి,జనసేన కార్యాచరణ
- బలమైన నేతలకే టిక్కెట్లు అంటోన్న అధినేత
- ప్రత్యర్ధిని ధీటుగా ఎదుర్కొనే నేతలకే టిక్కెట్లు
- టిడిపిలో కొందరు సీనియర్లకు స్థానచలనం..?

2024 ఎన్నికలే లక్ష్యంగా టిడిపి అధినేత చంద్రబాబు వేట మొదలైంది.ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న ప్రచారంలకసరత్తు ప్రారంహించినట్లు సమాచారం అందులోంది. అ నేపథ్యంలో గెలుపు గుర్రాలవేటలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధికార వైసిపి అభ్యర్థులను సామాజిక కోణంలో మార్చుతున్న క్రమంలో అందకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కొన్ని మిగతా 3వ పేజీలో



2024 ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న ప్రచారంతో ప్రధాన పార్టీలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.2024 లో గెలుపే లక్ష్యంగా వెళ్తోన్న వైసిపి,టిడిపి,జనసేన పార్టీలు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను ధీటుగా ఎదుర్కొనే నేతలకే టిక్కెట్లు ఇవ్వాలన్న భావనలో ఉన్నాయి.ఈ నేపథ్యంలో అధికార వైసిపికి చెక్ పెట్టాలన్న భావనతో టిడిపి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది.ఇప్పటికే వైసిపి తన అభ్యర్థుల ఎంపికలో భాగంగా అనేక చర్యలు చేపట్టిన క్రమంలో వాటిని పరిశీలిస్తున్న టిడిపి ధీటుగా అభ్యర్థుల కోసం కసరత్తు చేస్తుంది.ఇదిలావుండగా, సర్వేల ప్రకారం గెలిచే అభ్యర్థులకు టిక్కెట్లు ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పడంతో టిక్కెట్లు ఆశించే నేతలే కాకుండా ప్రస్తుతం నియోజకవర్గం ఇన్‌చార్జులలో ఆందోళన నెలకొంది. అంతేకాకుండా కొందరు సీనియర్లకు స్థాన చలనం చేయాలని టిడిపి అధినేత భావిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా



## జీఎస్టీ విషయంలో ఎంఎస్ఎంఈలకు మేలు చేయండి

- కొత్త బిల్లు ద్వారా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు అభినందనీయం
- ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్రం సహకరించాలి
- పార్లమెంట్లో నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

దేశంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, స్థల, మధ్య తరహా పరిశ్రమలు) కు జిఎస్టీ విషయంలో పలు చర్యలను పరిశీలించాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కోరారు. మంగళవారం లోక్ సభలో 'సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (రెండవ సవరణ) బిల్లు, 2023' పై ఎంపీ మాట్లాడారు. జిఎస్టీ విషయం లోపన్ను చెల్లింపుదారులు వారి సమస్యల పరిష్కార దిశగా మిగతా 3వ పేజీలో

## ఓటర్ల నమోదుకు మరో అవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా పై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఎలక్షన్ కమిషన్ కు అధికార ప్రతిపక్షాల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇదిలా ఉంటే అర్హులైన ప్రతి వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలనే కారణంగా ఎన్నికల సంఘం ఓటరు నమోదు ప్రక్రియకు గడువు పెంచింది. ఈనెల 20వ తేదీ నుంచి ఓటర్ల మార్పులు , చేర్పులకు అవకాశం కల్పించింది. ఈనెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం రాష్ట్రంలో పర్యటించనుంది .
ఉమ్మడి గుంటూరు



జిల్లాలో కూడా పర్యటించినట్లు తెలుస్తుంది. తుది జాబితా 2024 ఫిబ్రవరి 8వ తేదీన విడుదల చేస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

నరసరావుపేట మేజర్ న్యూస్

- నేటి నుంచి మార్పులు, చేర్పులకు అవకాశం
- 2024 ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల
- 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల ప్రతినిధుల బృందం పర్యటన

ఎన్నికల పారదర్శకతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఓటర్ల లిస్టుపై కేంద్ర ఎన్నికల సంఘం కసరస్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఈ నెల 22 ,23 తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం రాష్ట్ర పర్యటనలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో పర్యటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తొలి దశ ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. వారి లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది. ఇక ఇందులో పురుషుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది.ఇక రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపురం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది. అలాగే ఓట్ల తొలగింపు అనేది కేవలం పుకారు మాత్రమే అని, అందులో వాస్తవం లేదని ఎన్నికల సంఘం తేల్చేసింది.

**ఓటు నమోదు చేసుకోవాలి**

2024 జనవరి ఒకటి నాటికి 18 ఏండ్లు నిండే వారికి ఓటు హక్కు కల్పించనున్నారు. అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు మిగతా 3వ పేజీలో

## బాబుషూరిటీ భవిష్యత్ గ్యారంటీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: నూతన ఆంధ్రప్రదేశ్ రూపకర్త "బాబు" మరో ఆలోచన సూపర్ సిక్స్... దీనిని ప్రతి ఇంటికి తెలియచేసే కార్యక్రమమే ఈ "బాబుషూరిటీ భవిష్యత్ గ్యారంటీ" అని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం పార్క్ సెంటర్లోని ఇంటింటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి "బాబు" షూరిటీ బాండ్ లు ఇవ్వటం జరిగింది. మన మంత్రి అంబటి రాంబాబు, మేము హామీ ఇచ్చిన అన్ని నెరవేర్చాము.... ఓటు అడిగే హక్కు మాకే ఉంది.... అని కేకలు వేస్తున్నారు. మంత్రి మీరు ఏ శాఖకు మంత్రి ?తెలుసా ? తెలిస్తే రైతులకు ఆరుతడికి నీరు ఇస్తాము అని చెప్పవా? లేదా ? మద్యపాన నిషేధం చేసి ఓటు అడుగుతాం! అని అన్నారా? లేదా? మరి దీనికి సమాధానం చెప్పి మీరు ప్రజలవద్దకు వచ్చి ఓటు అడగాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పుడు చెప్పండి ఓటు అడిగే హక్కు మీ ప్రభుత్వానికి ఉ%శీ%దా? అని టీడీపీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, మంత్రి ని ప్రశ్నించారు. అందుకే మీకు మా సత్తెనపల్లి లో మూట ముల్లే సర్దుకునే పరిస్థితి వచ్చింది....రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవటం లేదు...మంత్రి కనీసం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.... రాష్ట్రం లో రైతులకు న్యాయం జరగాలంటే "చంద్రబాబు" ముఖ్యమంత్రి కావాలి అంటూ వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి కర్నాటి మల్లేశ్వరరావు, వంకాయలపాటి బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, దూళిపాళ్ల గ్రామంలో జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జి కన్నా లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్ మస్ కేక్ ను వారు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ.. నేను ఎవరికి సహాయం చేసినా కూడా ఆ ఏసుప్రభు నన్ను ప్రేరే పించాడు కాబట్టే పేదలకు సహాయం చేస్తూ ఉంటాను.. మన వల్ల అందరూ బాగుండాలి, మనకున్న దానిలో పేదలకు సహాయం చేస్తే ఆ యేసుక్రీస్తు మనల్ని చల్లగా చూస్తాడు.. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి పట్టణ 7వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, సత్తెనపల్లి, నకరికల్లు, రాజుపాలెం, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరావు, తాడువాయి లక్ష్మి, తోట నర్సయ్య, శిరిగిరి పవన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు గట్టు శ్రీదేవి, చిలక సత్యం,చిలక పూర్ణ,రఫీ, ఖాసీం పాల్గొన్నారు. అనంతరం దూళిపాళ్ళ గ్రామంలోని భాగ్యనగర్ కాలనీ లో జనసేన పార్టీ జెండాను సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు ఆవిష్కరించారు.

# అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగుడ సాధించలేదని అంగనవాడిలతో పెట్టుకున్న ఈ ప్రభుత్వానికి మనుగడ కష్టమేనని పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మున గోటి శ్రీనివాసరావు అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు తహసిల్దార్ కార్యాలయం లో 8వ రోజు ఆందోళనలకు శ్రీనివాస రావు సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష మంది అంగన్వాడీలు రోడ్ లెక్కి ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. మాట తప్పను మడం తిప్పను అని చెప్పుకుంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో వారు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంగన్వాడీల తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పోలీసులను పంపించడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు తాళాలు పగలగొట్టి వాటిని స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమన్నారు. తాళాలు పగలగొడితే రాబోయే ఎన్నికలలో అంగన్వాడీలు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారన్నారు. అంగన్వాడీల26 వేతనాలు గ్రాడ్యుయేట్ ఐదు లక్షలకు ఇవ్వాలన్నారు. పోరాటానికి సిపిఐ ఏ ఐ టి య సి సంపూర్ణ మద్దతు తుది కార్యక్రమంలో జడిసిని బ్యాంకు మాజీ డైరెక్టర్ నెలకుదుటి వరప్రసాద్ బుజ్జి తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు పాటిబండ్ల బాలయ్య వడ్లమూడి అప్పారావు ఎస్సీ సెల్ నాయకులు జంగాల ప్రసాద్ తదితరులు మద్దతు తెలిపారు.

## జై భీమ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీయోను లూథరన్ చర్చి పాస్టర్లు స్వరూప్ కుమార్, దయానందం పాల్గొని వాక్య సందేశాన్ని అందించారు. తొలుత పాటలతో దేవుని మహిమ పరిచి, క్రిస్మస్ కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, ఏకుల రాజశేఖర్, నందిగం గురవయ్య, చిట్టిబాబు, వర్ల వెంకటేశ్వర్లు, బొలమాల ప్రభుదాస్, రాబర్ట్ పాల్గొన్నారు.

## పీడీఎం ఆధ్వర్యంలో కరపత్రావిష్కరణ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం పిడిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ అష్ఫ కుల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లా సభకు సంబంధించి మసీదు సెంటర్లో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన కామ్రేడ్ అశ్వకుల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లాల 96వ సంస్మరణ సభ సందర్భంగా ఘనంగా నివాళులర్పిద్దామని ఈనెల18 నుండి 25 వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుకోవాలని,ఇందులో భాగంగా ఈనెల 23న విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్బులో ఉదయం 11 గంటలకు కార్పోరేట్ హిందూ పాసిజం పుస్తక ఆవిష్కరణ సభ జరగనుందని,ఈ సభకు ఎన్ క్రాంతి కుమార్ పిడిఎం రాష్ట్ర ఉపాధ్యక్షతన వక్తలుగా సుంకర రాజేం ద్రప్రసాద్,ఐ ఎల్ యు జాతి ఉపాధ్యక్షులు విప్లవ రచయితల సంఘం నాయకులు పాణి, చిలకా చంద్రశేఖర్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వ రరావు,దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం సీనియర్ నాయకులు పాల్గొంటారని,ఈ సభకు బడుగు బలహీన వర్గాల ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేయాలన్నా రు.ఈ కార్యక్రమానికి భారత బచావో సీని యర్ నాయకులు కోలా నవజ్యోతి, భారత బచావో జిల్లా కార్యదర్శి సర్దార్, సిపిఐ మండల కార్యదర్శి గఫూర్, ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు కే కుమార్, ఎంఆర్పిఎస్ మం డల నాయకులు బాబు,సిరి,సురేంద్ర పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన విధించాలి: టీడీపీ లీగల్ సెల్ డిమాండ్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే....ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన విధించాలని సత్తెనపల్లి తెలుగుదేశం లీగల్ సెల్ డిమాండ్ చేశారు. మంగళవారం లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక – సత్తెనపల్లి లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య మాట్లాడుతూ... సచివాలయ, వాలంటీర్, పోలీస్ వ్యవస్థలను వై.కా.పా పాలక ప్రభుత్వము దుర్వినియోగంతో, రాజ్యాంగాన్ని, ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. మరో సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ మాట్లాడుతూ... పారదర్శక, స్వేచ్ఛా ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలనతో ఎన్నికలు జరపాలన్నారు. లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు దేశంలోనే బిన్నమైన రీతిలో ఆంధ్రప్రదేశ్ లో గ్రామ పంచాయితీలు ,పట్టణ పురపాలకులకు సమాంతరంగా గ్రామ ,వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి స్వంతంగా రూ 5,000 నెలసరి వేతనంతో వాలంటీర్లను నియమించి ప్రతిపక్ష పార్టీ(తెలుగుదేశం),సానుభూతి పరుల ఓట్లను ఫారం బి 7 దాఖలు చేస్తూ తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మరో సీనియర్ న్యాయవాది షేక్ జానీ భాషావలి మాట్లాడుతూ... ఇప్పటి వరకు జరిగిన సచివాలయాలు ,వాలంటీర్లు నిర్వహించిన పనివిధానంపై రాష్ట్ర ఎన్నికల సంఘం విచారణ జరపాలని, అంతేకాకుండా సుప్రీం కోర్టు ఇచ్చిన అనూప్ బరన్ వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పును ఆంధ్రప్రదేశ్ లో స్వేచ్ఛగా అమలు జరపాలన్నారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు స్వేచ్ఛగా ,పారదర్శకంగా జరిగే పరిస్థితి లేదన్నారు.

## సృజనకు సాన.. వైజ్ఞానిక ప్రదర్శన



రెంటచింతల, మేజర్‌న్యూస్: విద్యార్థుల సృజనాత్మకతకు, ప్రతిభకు అద్దం పట్టే వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని విద్యార్థులు సైన్స్ పై నిరంతర అవగాహన పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారులు వేముల నాగయ్య, శివ నాగేశ్వర రావులు సూచించారు. మంగళవారం స్థానిక జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో సదరన్ సైన్స్ ఫెయిర్ 2023 కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి వచ్చి వ్యక్తిగత,గ్రూపులుగా సైన్స్ ఎగ్జిబిట్స్ తెచ్చి ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్ ఆవశ్యకతను వివరించిన అనంతరం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యం లో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించు కునేందుకు వైజ్ఞానిక విజ్ఞాన ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ప్రతి ప్రాజెక్టు విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టేలా ఉందని అభినందించారు.విద్యార్థులు తాము తెచ్చిన ప్రాజెక్టులను చక్కగా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికైన ఉపాధ్యాయ ఎగ్జిబిషన్ నుంచి ఎం. వి. పద్మలత (లూథరన్ బాలికల పాఠశాల), విద్యార్థి వ్యక్తిగత (గ్రూపు నుంచి పి.హారిక (ఏపీ మోడల్ స్కూల్), విద్యార్థి గ్రూపు నుంచి నాగార్జున,నాయక్ వెంకటేశ్వర్లు నాయక్ (ఏపీటీడబ్ల్యూఆర్ ఎస్) లను విద్యాశాఖ అధికారులు,సహ ఉపాధ్యాయులు అభినందించారు.

# జీఎస్టీ విషయంలో ఎంఎస్ఎంఈలకు మేలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా.. అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు అంశంపై కేంద్రానికి అభినందనలు తెలిపారు బిల్లు సవరణకు ఆమోదం తెలుపుతూ కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ బిల్లు ద్వారా అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో ప్రెసిడెంట్, సభ్యుల నియామకంలో విశ్రాంత న్యాయమూర్తులను ఉంచాలని నిర్ణయించారు. కానీ దీని ద్వారా ఎక్కువగా ట్రిబ్యునల్‌లో మళ్లీ రిటైర్డ్ న్యాయమూర్తులు వచ్చి స్థిరపడే పరిస్థితి ఉందని దీనిని కేంద్రం పరిశీలిస్తుందని ఆశించారు. జీఎస్టీ వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నో మంచి మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. సూక్ష్మ, స్థూల , మధ్య తరహా పరిశ్రమల వారు ఎదురుకుంటున్న కొన్ని సమస్యలని హైలైట్ చేస్తూ, కొన్ని పరిష్కార మార్గాలని కోరారు. ఎంఎస్ఎంఈ లు ప్రైవేట్ వ్యక్తులతో లావాదేవీలు చేస్తున్నప్పుడు బాగున్న పరిస్థితులు.. ఎప్పుడైతే వారు ప్రభుత్వంతో, పిఎస్ యులతో లావాదేవీలు చేసినప్పుడు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.ఎంఎస్ఎంఈ లు ఒప్పందాల ప్రకారం పని పూర్తి చేసిన తర్వాత కూడా వారికి బిల్లు చెల్లింపులను,, ప్రభుత్వాలు, పిఎస్ యూ లు ఆలస్యం చేస్తున్నాయన్నారు. రిటర్న్‌లు దాఖలు చేయలేకపోవడంతో ఎంఎస్ఎంఈలు జీఎస్టీని సకాలంలో చెల్లించలేకపోతున్నారన్నారు. దీనితో ఎంఎస్ఎంఈలపై దాదాపు 18 శాతం భారీ వడ్డీ విధించబడుతుందని అన్నారు. ఇందులో ఈ 18శాతం భారాన్ని పిఎస్ యులు చెల్లించే పరిస్థితి లేదు. 18 శాతం వడ్డీ కూడా పెనాల్టీగా విధించబడుతోందన్నారు. ఈ పెనాల్టీని తగ్గించే అంశాంపై పరిశీలన చేయాలని సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రధాన మంత్రి గట్టిగా ఉన్నారు. కానీ మనకు జీఎస్టీలో పెద్ద సంఖ్యలో శ్లాబులు అంటే... దాదాపు ఎనిమిది స్లాబ్‌లు ఉన్నాయి. సింగపూర్ వంటి ప్రగతి శీల దేశాలను పరిశీలించిన్నప్పుడు అక్కడ కేవలం.. రెండు స్లాబ్‌లు మాత్రమే ఉన్నాయన్నారు.కాబట్టి మంత్రిత్వ శాఖ దానిని పరిశీలించి తగ్గించే ఆలోచన చెయ్యాలన్నారు. గరిష్ట స్లాబ్ దాదాపు 18 శాతం వరకు ఉంటుంది,, దీనిని 12 శాతం లేదా 10 శాతానికి తగ్గించాలని సూచించారు. కొత్త సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతున్నట్లు ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు.

## మేయర్‌ను కలిసిన పోసాని

### నంది నాటకోత్సవాలకు ఆహ్వానం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ రచయిత డైరెక్టర్, ప్రొడ్యూసర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి మంగళ వారం గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడులిని సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు కలిసి ఈ నెల 23వ నుంచి గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న నంది నాటక పోటీల ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మనోహర్ నాయుడుని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోవిడ్‌పై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం...!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పొరుగు రాష్ట్రాల్లో అత్యధిక కేసులు నమోదవుతున్న దృష్ట్యా రాష్ట్ర సన్నద్ధతపై సమీక్షించేందుకు ఆరోగ్య శాఖలోని సంబంధిత అధికారులందరిని శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. టి కృష్ణ బాబు మంగళవారం అప్రమత్తం చేశారు. జిజిహెచ్లలోని అన్ని ఆర్టిపిసిఆర్ ల్యాబ్‌లు యాక్టివేట్ అయ్యాయని రోజుకు కనీసం 1000 పరీక్షలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఇంకా, అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో తగినంత ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు ఉంచనున్నారు. అవసరమైన మందులు, చేతి తొడుగులు, మాస్కులు, శానిటైజర్లు వంటి పిపిఇ పరికరాలు అన్ని ఆసుపత్రులలో ఉంచామని చెప్పారు. ఎల్ ఎం ఓ, పి ఎస్ ఏ, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, డి రకం సిలిండర్లు వెంటిలేటర్లు వంటి ఆక్సిజన్ సరఫరా ప్లాంట్లు పూర్తిగా పని చేస్తాయి. జ్వరం, దగ్గు మొదలైన తేలికపాటి లక్షణాలతో ఉన్న వ్యక్తులు ఇంట్లో ఒంటరిగా ఉండాలని మరియు లక్షణాలు తగ్గే వరకు ఇతరులతో సంబంధాన్ని నివారించాలని సూచించారు. రాబోయే రోజుల్లో వివిధ పండుగల దృష్ట్యా, ముఖ్యంగా పెద్ద సమావేశాలలో కోవిడ్ తగిన ప్రవర్తనను అనుసరించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. శబరిమల, కేరళలోని ఇతర ప్రాంతాల నుండి తిరిగి వచ్చే వ్యక్తులు జాగ్రత్త వహించాలి. వారికి ఏవైనా లక్షణాలు ఉంటే, వారు వెంటనే సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో తమను తాము పరీక్షించుకోవాలి. ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగా లేదని, దానిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, రాష్ట్ర ఆరోగ్య యంత్రాంగం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలి

## జిల్లా కలెక్టర్ శివ శంకర్




**నరసరావుపేట మేజర్ న్యూస్**

భారత ప్రభుత్వ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మోనిటిరింగ్ కమిటి సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.ఏ చట్టానికి సంబంధించి గడిచిన మూడు సంవత్సరలలో జిల్లాలో ఏ ఏ ప్రాంతాలలలో కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయో ఆ ప్రాంతాలను మ్యాప్ చేసి, అ ప్రాంత ప్రజలలో ఈ చట్టం మీద అవగాహన కల్పించి వాళ్ళలో సుహృద్భావ వాతావరణాన్ని కల్పించాలన్నారు. అందుకు గాను రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం వారు కృషి చెయ్యాలని అన్నారు. ప్రతి నెల నాల్గవ శనివారం ఆర్.డి.ఓ., డి. ఎస్.పి. మరియు పోలీస్ స్టేషన్ ఆఫీసర్, మండల స్థాయి లో పౌర హక్కుల దినోత్సవం జరపాలని అన్నారు. డి.వి.ఎం.సి. సభ్యురాలు, కోటప్పకొండలోని షాపింగ్ కాంప్లెక్స్ లో గల షాపులను ఎస్.సి. లకు కూడా కేటాయించమని కోరారు. సదరు విషయమై, సహాయ కమీషనర్, ఎండోమెంట్ వారిని విచారించి నివేదిక సమర్పించవలసినదిగా నరసరావుపేట ఆర్.డి.ఓకు జిల్లా కలెక్టర్ అదేశించినారు. అత్యాచార నిరోధక చట్ట సభ్యుడు మరియదాసు రెంటచింతల ప్రాంతం లోని పొలం విషయంలో జరుగుతున్నా అన్యాయం గురించి ఎంక్వయిరీ ఎంతవరకు వచ్చిందో తెలియజేయమని కోరినప్పుడు, సదరు డి.ఎస్.పి.ఎంక్వయిరీ రిపోర్ట్ సిద్ధంగా ఉంది, కానీ జిల్లా ఎస్.పి. మరింత లోతుగా పరిశోదన చేసి రిపోర్ట్ ఇవ్వలసినడిగా కోరారు. అతి త్వరలో రిపోర్ట్ జిల్లా ఎస్.పి. సమర్పించుట జరుగును అని తెలియజేసారు. ఎస్.సి.లు ఎక్కువ మంది ఉన్న ఎండుగంపాలెం గ్రామం, నాదెండ్ల మండలానికి బస్సు సౌకర్యం లేదు, అందువల్ల ఆటో వారు అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఓబుల నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా రెవెన్యూ అధికారులు, ఆయా జిల్లా డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదుకు మరో అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. పార్టీల మధ్య ముదురుతున్న దొంగ ఓట్ల వ్యవహారం ఆంధ్రప్రదేశ్ లో దొంగ ఓట్ల వ్యవహారం రోజుకో రచ్చకు దారితీస్తోంది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీతో పాటు బీజేపీ, జనసేన నేతలు ఎన్నికల సంఘానికి రోజుకో ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. వైసీపీ అక్రమ మార్గంలో దొంగ ఓటర్లను చేర్చుతూనే, మరోవైపు ప్రతిపక్ష పార్టీల సానుభూతి పరులు ఓట్లను తొలగిస్తోందని ఆరోపిస్తూ, ఆధారా లతో సహా ఎన్నికల అధికారులకు సమర్పిస్తున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల్లో అంతగా స్పందన లేకపోవడంతో ఆయా పార్టీలు వేర్వేరుగా ఇప్పటికే ఢిల్లీకి వెళ్లి సీఈసీకి కూడా ఫిర్యాదులను అందించాయి. కొంతకాలంగా ఏపీలో ఓటర్ లిస్ట్ టాంపరింగ్ జరుగుతున్నదని కమిషనర్ కు వివరించారు. తిరుపతి ఉప ఎన్నికల్లో ఓటర్ ఐడీ కార్డులు 35 వేల వరకు డూప్లికేట్ చేసిన వాటికి సంబంధించిన రుజువులను ఎన్నికల సంఘం ముందు ఉంచారు. తిరుపతి ఉపఎన్నికల్లో దాదాపు 35 వేల మంది నకిలీ ఓట్లు వేశారని, అలాగే విశాఖలో భౌతికంగా లేనివారికి సంబంధించి 61వేల ఓట్లు చేర్చారని ఆరోపించారు. విశాఖపట్నం నార్త్ లో ఇంటింటి సర్వే చేయగా 2 లక్షల 70 వేల మంది ఓటర్లు ఉంటే, అదనంగా మరో 61 వేల మంది ఓట్లు యాడ్ చేశారన్నది బీజేపీ ఆరోపణ. దొంగ ఓట్లకు సంబంధించిన వాటికి రుజువు ఇచ్చామని.. కేంద్ర ఎన్నికల సంఘం సాన ౦కూలంగా స్పందించిందని ప్రతిపక్ష పార్టీల నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలోనే అధికార వైసీపీ కూడా దొంగ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత ముదిరింది. తాజాగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ ఓటు హక్కు కలిగి ఉన్నారంటూ.. ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో దొంగ ఓట్ల రచ్చ ఎన్నికల సంఘానికి తలనొప్పిగా మారింది.

**22న సీఈసీ ప్రతినిధుల పర్యటన**

ఆంధ్రప్రదేశ్‌లో ముంచుకొస్తున్న సార్వత్రిక ఎన్నికలు, మరోవైపు ఓటర్ల జాబితా వివాదాల నేపథ్యంలో ఈనెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రతినిధుల బృందం పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. జిల్లాలకు సంబంధించిన ఓటర్ల జాబితా, ఎన్నికల ఏర్పాట్లు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు వంటి విషయాలపై ఉన్నతాధికారులతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆ వర్గాల సమాచారం మేరకు ఈనెల 21న సాయంత్రం కేంద్ర ప్రతినిధుల బృందం విజయవాడకు చేరుకోనుంది. 23న జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లతో పాటు ముఖ్య అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. మరోవైపు అనుకున్న సమయం కంటే ముందుగానే ఏపీలో ఎన్నికలు వచ్చే అవకాశముందని రాజకీయ పార్టీల నేతలు కూడా సంకేతాలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను కూడా త్వరగానే ఫైనల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని అధికార, ప్రతిపక్ష పార్టీల దొంగ ఓట్ల వ్యవహారంపై ఆరోపణల నేపథ్యంలో సీఈసీ బృందం పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# గెలుపు గుర్రాల కోసం.. చంద్రబాబు వేట..!!

(మొదటి పేజీ తరువాయి)

సందర్భాలలో నియోజకవర్గాలను మార్చి జయకేతనం ఎగురవేసిన టిడిపి రానున్న ఎన్నికల్లో కొందరు అభ్యర్థులు నియోజకవర్గాలను మార్చితే ఎలా ఉంటుందన్న కోణంలో అధినేత యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాలను మార్చాల్సి వస్తే కొందరు సీనియర్లను మార్చే అవకాశం ఎక్కవగా ఉందని పార్టీ వర్గాల ద్వార సమాచారం అందులోంది. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాలను యూనిట్‌గా తీసుకుని సామాజికి కోనంలో అభ్యర్థులను ఎంపిక చేయాలని చంద్రబాబు యోచిస్తున్నాట్లు తెలుస్తోంది. ఇదిఇలావుండగా, రానున్న ఎన్నికల్లో జనసేనతో రంగంలోకి దిగుతోన్న టిడిపి జనసేనకు కూడా కొన్ని సీట్లను ఇవ్వాల్సి వస్తుంది.అయితే జిల్లాలో సత్తెనపల్లి, నర్సరావుపేట నియోజక వర్గాలను కోరుతున్నట్లు సమాచారం ఉంది. అయితే నర్సరావుపేటలో బిసీ అయిన చదలవాడ అరవిందబాబుకే టిడక్కెట్ ఇవ్వఆలన్న భావనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న నియోజకవర్గంను జనసేన ఎంచుకోనున్నట్లు తెలుసోంది. దానిని పరిగణలోకి తీసుకుంటే సత్తెనపల్లి యియోజకవర్గంలో కాపు సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి.అందుకనే కన్నా లక్ష్మీనారాయణను టిడిపి ఇన్‌ఛార్జిగా నియమించి నట్లు తెలుస్తోంది. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క తెనాలి నియోజకవర్గంను మాత్రమే జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో గురజాల, వినుకొండ, చిలకలూరిపేట నియోజవకర్గం, పెదకూరపాడు నియోజకవర్గాలలో సీనియర్లు ఉన్నారు. వీరిలో ఎవరికో ఒకరికి స్థాన చలనం జరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా, టిడిపి ఇప్పటి వరకు ఎంపి అభ్యర్థి ఎవరో క్లారిటీ ఇవ్వలేదు. గతంలో టిడిపి ఎంపిగా పుట్టా మహేష్ యాదవ్ వస్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే కొన్ని రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఆయన అభ్యర్థిత్వాన్ని పెండింగ్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఎంపి అభ్యర్థిగా ఎవరు వచ్చినా కృష్ణదేవరాయలును తట్టుకోవడం కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది. కృష్ణదేవరాయలును అధికార పార్టీయే కాకుండా ప్రత్యర్థి పార్టీలు అభిమానిస్తాయి. నర్సరావుపేట పార్లమెంట్ చరిత్రలోనే మంచి పనులు చేసిన నేతగా పల్నాడు ప్రజల్లో ముద్ర వేసుకున్నాడు. ఆయనను ఢీకొట్టాలంటే అదే చరిస్మా ఉన్న నేతను ఎంపిగా రంగంలోకి దించాలి. దీని కోసమే చంద్రబాబు సుధీర్ఘ కసరత్తు చేస్తున్నారు.ఒకానొక సమయంలో కృష్ణదేవరాయలు టిడిపికి వస్తున్నారన్న పుకార్లుకూడా వ్యాపించాయి. అయితే వీటన్నింటిని కృష్ణదేవరాయలు కొట్టివేశారు. ఇదిలావుండగా, జనవరి మొదటి వారంలోగా వంద సీట్లను ప్రకటించాలన్న కసరత్తు చేస్తున్న చంద్రబాబు తొలి విడతలోనే పల్నాడు జిల్లా టిక్కెట్లను ప్రకటించే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో టిక్కెట్లును ఆశించే కొంతమంది లోకేష్‌ను ప్రసన్నం చేసుకుంటుండగా, కొందరు సీనియర్లు చంద్రబాబు బాట పట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా చంద్రబాబు సర్వేలో కొందరి సీటు గల్లంతు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటి వరకు నియోజవర్గాలలో పార్టీని నడిపించడ మేకాకుండా కార్యక్రమాలలు చేయడంలో ప్రత్యర్థి పార్టీలకు ధీటుగా నిర్వహించిన వారికి సర్వేలపేరిట టిక్కెట్ నిరాకరిస్తే అలాంటి నేతలు పార్టీకి చేస్తారా..అన్న సంశయం కూడా అధినేతలో వ్యక్తమవుతున్నట్లు తెలుసోంది. బలమైన నేతలకు పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ టిక్కెట్ ఇచ్చి మంత్రి పదవిని ఇస్తామన్న భరోసా ఇవ్వాలని అధినేత భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## మద్దాల గిరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

- జగన్ సునామీ లో కూడా టిడిపి తరఫున గెలిచిన ఒకే ఒక్కడు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్యవైశ్యులకు అండగా ఉంటున్న గిరి
- జగన్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి వైసీపీకి మద్దతు



దాచేపల్లి,మేజర్‌న్యూస్: గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాలి గిరికి వైసీపీ తరఫున ఎమ్మెల్యేటికెట్ కేటాయించాలని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు మాసెట్టి బుజ్జి అన్నారు. 2019 జగన్ సునామీలో కూడా టిడిపి తరఫున గెలుపొందిన ఆర్యవైశ్య ఎమ్మెల్యే మద్దాల గిరి అని ఆయన పేర్కొన్నారు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలు సిద్ధాంతాలు ఆయన పరిపాలన విధానం నచ్చి వైసీపీకి మద్దతుగా నిలిచారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య వచ్చిన పెద్దదిక్కుగా ఉంటున్న ఆయనకు వైసీపీ తరఫున టికెట్ కేటాయించాలని దాచేపల్లి ఆర్యవైశ్య నాయకులు అంటున్నారు. అసలే ఆర్యవైశ్యులు ఎక్కువమంది వ్యాపారాల వైపు మాత్రమే ముగ్గు చూపుతుంటారు. రాజకీయాల్లోకి వచ్చే వారే చాలా తక్కువ ఇలా ప్రజా సేవ చేసి ప్రజలకు అండగా నిలిచే నాయకులు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండి నలుగురికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నారా లోకేష్ ముగింపు పాదయాత్ర జయప్రదం చేయండి



పెదకూరపాడు మేజర్ న్యూస్: భీమిలి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన టిడిపి నాయకుల సమావేశంలో రాష్ట్రంలోని పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ ముగింపు పాదయాత్రకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు భీమిలి నియోజకవర్గం నుండి హాజరుకావాలని చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ జిల్లా నియోజకవర్గాల్లోని టిడిపి పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. నేతలతో పలు అంతర్గత విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా టిడిపి శాసనసభ్యులు వినుకొండ జీవి ఆంజనేయులు భీమిలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధుడిని ఎస్సై కొట్టడం అవాస్తవం

### - డీఎస్పీ పల్లపు రాజు




గురజాల, మేజర్‌న్యూస్ : కారంపూడి తిరునాళ్లలో రంగుల రట్నం వద్ద సోమవారం రాత్రి వృద్ధుడిని ఎస్ఐ కొట్టాడని వచ్చిన వార్తలలో వాస్తవం లేదని గురజాల డిఎస్పి పల్లెపు రాజు తెలిపారు. మంగళవారం సాయంత్రం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు టీవీ చానల్లో ఎస్సై కొట్టాడని వచ్చిన వార్తల నేపథ్యంలో డీజీపీ, ఎస్పీ ఆదేశాల మేరకు కారంపూడి ఎస్సై పై విచారణ జరపగా ఎస్సై కొట్టాడు అనేది అవాస్తవం అని తమ దర్యాప్తులో తేలిందని... అసలు జరిగిన సంఘటన రంగులరాట్నం కు సంబంధించి ఆర్గనైజర్స్ రాజకీయ నాయకులకి సుమారు 250 పాసులు ఇవ్వగా... కొందరు వాటిని కలర్ జిరాక్స్ తీసుకొని 2000 నుండి 3000 పాసుల వరకు రంగులరాట్నం వద్దకు తీసుకొని రావడంతో అక్కడ వచ్చిన జనానికి... రంగులరాట్నం ఆర్గనైజర్స్ కి గొడవ జరుగుతుండగా ఆర్గనైజర్స్ ఎస్సై కి ఫోన్ చేయడంతో అక్కడికి వెళ్లి పరిస్థితిని చక్కదిద్దినట్లు తమ విచారణలో తేలిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కారంపాడి ఎస్ఐ పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన టీడీపీ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ముఖ్య నాయకులు వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సమక్షంలో అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మవరపు మరియ దాసు, అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కంభంపాటి రాంబాబు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ప్రజల నుంచి నీరాజనాలు అందుతున్నాయన్నారు. అందుకే వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయన్నారు. నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి చేశామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు.

## ఎన్నికల పరిశీలకుని కలిసిన "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా ఎన్నికల ఎస్ ఎస్ ఆర్ పరిశీలకులు బి శ్రీధర్ (ఐఏఎస్) ని మంగళవారం సత్తెనపల్లి మండలం, కంకణాలపల్లి గ్రామంలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ కలిశారు. సానుభూతిపరుల ఓట్లను తొలగించటానికి, కొంతమంది బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపించి అధికారులకి ఫామ్- 7ను సమర్పించి ఓట్లను తొలగిస్తున్నారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. అనంతరం "కన్నా" విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతిపక్షాల ఓట్లను తొలగించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దొడ్డి దారిన అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ వారిచేత ఫామ్- 7 పెట్టించి ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలనే భారీ కుట్రకు తెరలేపారన్నారు. తాను ఏడు సార్లు ఎమ్మెల్యేగా పోటీచేశానని తహశీల్దార్ ఇచ్చిన ఎన్నికల జాబితా తీసుకుని ఎన్నికలకు వెళ్లామని, ఇలాంటి గందరగోళ పరిస్థితులు ఎప్పుడూ చూడలేదన్నారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు కనుసన్నల్లోనే నియోజకవర్గంలోని అధికారులు పనిచేస్తున్నారని విమర్శించారు. రెండు నెలల క్రితం రాష్ట్ర ఎన్నికల అధికారి మీనాను కలిసి సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలపై ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. కానీ నేటి వరకు ఫిర్యాదు పై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మున్సిపల్ మాజీ వైస్- ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, మైనారిటీ నాయకులు షేక్ హనీఫ్, కట్టా రమేష్, బత్తుల ఆదినారాయణ, మొక్కపాటి రామచంద్రరావు, పచ్చా సుధీర్, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నారై తెదేపా కోఆర్డినేటర్ గా

## మాగులూరి భాను ప్రకాష్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండల పరిధిలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన మాగులూరి భాను ప్రకాష్ ను పెదకూరపాడు సత్తెనపల్లి గుంటూరు టు నియోజకవర్గాల ఎన్ఆర్ఐ విభాగ తెదేపా సమన్వయకర్తగా నియమిస్తూ అధిష్టానం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ తెదేపాకు పూర్వ వైభవానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ పటిష్టత, అభ్యర్థుల గెలుపుకు తర వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. భాను ప్రకాష్ నియామకం పట్ల ఆయా నియోజకవర్గాల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## వైసిపి పరిపాలనలోని అవినీతిని అందరికీ వివరిస్తా: కంచేటి సాయి



### డిసెంబర్21న తెదేపాలో చేరనున్న కంచేటి సాయి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నియోజకవర్గంలో చేసిన అవినీతిని ప్రజలకు వివరిస్తానని వైసిపి బహిష్కృత నేత కంచేటి సాయి తెలిపారు. మీడియా సమావేశంలో సాయి మాట్లాడుతూ సైకో పాలనలో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని, రాష్ట్రానికి వైకాపా ప్రభుత్వం అవసరం లేదని అందుకోసమే వైకాపాను వీడి తిరిగి సొంత గూటికి తెలుగు దేశం పార్టీలోనికి సరే ఎందుకు నిర్ణయించుకున్నానని తెలిపారు. అధికార పార్టీ చేసిన అవినీతిని సాక్ష్యాదారాలతో సహా ప్రజలకు తెలియజేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సారధ్యంలో ఈ నెల 21వ తేదీన మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో తేదాపాలో చేరుతున్నట్లు తెలిపారు. తనతోపాటు మరో రెండు వేల మంది వైకాపా కార్యకర్తలు నాయకులు తెదేపాలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# న్యూ చిట్యాలలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ



పెదకూరపాడు. మేజర్‌న్యూస్ : పేదవాళ్లకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బెల్లంకొండ మండలం న్యూ చిట్యాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డుల పంపిణీని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పించే దిశగా మొదట ఆలోచన చేసింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. పాదయాత్రలో పేదవాళ్ల వైద్యఖర్చులపై చెప్పిన ఆవేదన నుంచి ఆరోగ్య శ్రీ పుట్టిందన్నారు. వైఎస్ మనసులో పుట్టిన ఆలోచన ఎంతోమంది పేదల జీవన ప్రమాణాలను పెంచిందన్నారు. తర్వాతి ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని నీరుగార్చి పేదవాడికి వైద్యం అందని ద్రాక్షగా మార్చారని మండిపడ్డారు. 2019లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కాగానే ఆరోగ్యశ్రీ పరిధిని పెంచి రూ.5 లక్షలు చేశారన్నారు. మరిన్ని రకాల వైద్యసేవలను ఆరోగ్యశ్రీలో చేర్చాం న్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ ఖర్చును రూ.25 లక్షలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. జగనన్న నిర్ణయంతో దీర్ఘకాలిక వ్యాధులు, పేదలు ఖర్చు భరించలేని వ్యాధులకు కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స అందుతోం దన్నా రు. గ్రామ గ్రామన హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధుని కీరణ, ప్రతి మండలంలో ప్రభుత్వా స్పత్రులు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీల ఏర్పాటు వంటి సంచలన నిర్ణయా లతో పేదవాళ్ల పాలిట జగనన్న దేవుడిగా మారారన్నారు. కార్యక్రమం అనంతరం పులిచింతల నిర్వాసితుల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో తీసుకురా వడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. న్యూచిట్యాల తండా వాసులు ఎమ్మెల్యే ని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: నాడు పాదయాత్రలో నేటి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం 8వ రోజుకి చేరిన అంగన్వాడీల నిరవ ధిక సమ్మె సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని రామ చంద్రారెడ్డి సందర్శించి వారికి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం అంగన్వాడీలు రహదారిపై వంట, వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కాకర్ల పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మీ, శివపార్వతీ, జిజి భాయ్, రహేనా, చంద్రకళ, లీలావతి, వెంకటరమణ, నాగలక్ష్మి, రాధ, హైమపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవి సత్యనారాయణ, రాగిడి ప్రతాప్ బాబు, షేక్ బాబు, గాదే పుల్లారెడ్డి, దొడ్డ శీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ప్రత్తిపాటి ఫౌండేషన్ వితరణ



నాదెండ్ల, మేజర్ న్యూస్: మండలంలోని తూబాడు గ్రామంలో టిడిపి కార్యకర్త గోళ్లమూడి బాలస్వామికి ఇటీవల ప్రమా దవశాత్తు కాలు విరిగింది. ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యన్నారాయణ వెళ్లి పారామర్శించారు. ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుబాడు గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు దగ్గుమల్లి వేంకటేశ్వర్లు, శివశంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పై విస్తృత అవగాహనలో రఫాని



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని 19వ వార్డులో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కి మరిన్ని మెరుగులు దిద్దుతూ పేదవారి ఆరోగ్యరీత్యా చికిత్స ఖర్చులకు గాను 25 లక్షల పెంచడం జరిగింది. దీనితోపాటు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు పదో వార్డ్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 19 వార్డు కౌన్సిలర్ నసీమా బేగం, 12వ వార్డు కౌన్సిలర్ యడ్ల.ఇందిరా,డాక్టర్ బాలాజీ, సురేఖ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నిరంగాల ప్రజల అభివృద్ధికి సహకార బ్యాంకులు దోహదం

### నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ రైతులు, స్వయం సహాయక సంఘాలు ఇలా అన్ని రంగాల అభివృద్ధికి సహకార బ్యాంకులు దోహదపడుతు న్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొ న్నారు. కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిడిసిసి బ్యాంక్ చిలకలూరిపేట బ్రాంచి ఆధ్వర్యంలో సహకార సమైక్య పదం – ప్రతి ఇంటికి సహకార సేవా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం లో మల్లెల రాజేష్‌నాయుడు మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లా డుతూ జీడీసీసీ బ్యాంకు రైతు, అనుబంధ రంగాల రుణాలు అందించడంలో ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇప్పుడు ప్రతి ఇంటికి సహకార బ్యాంకు సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కొమరవల్లి పాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు మాట్లాడుతూ జీడీసీసీ బ్యాంకులో జీరో బాలన్స్ ఖాతాతో పాటు ఏటీఎం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆంజనేయస్వామిమాన్యం



రెంటచింతల మేజర్‌న్యూస్: రెంటచింతల ఆంజనేయ స్వామి మాన్యంలో మంగళవారం రాత్రి శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజా కార్యక్రమం గుంటుపల్లి ఆంథోనీవరప్రసాద్ గురు స్వామి నేతృతంలో స్వామి వారికీ 21 రాకాల అభిషేకలతో పాట్టు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అనిల్‌కుమార్‌శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, పడి పూజలో అయ్యప్ప స్వాములతో పాతు వివిధ స్వామిమాల ధరించినా స్వాముల శరణు గోషతో ఆంజనేయ స్వామి మాన్యం దద్దరిలింది.అయ్యప్ప స్వామి వారి అగ్నిగుండంలో ఆంథోని గురుస్వామి 181 వా సారి అగ్నిగుండం ప్రవేశం చేసారు.స్వామితో పాటు పలువురు స్వాములు నడిచి తమ భక్తి బావాన్ని చాటుకున్నారు. గత 31 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇ పడి పూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వామి తేలిపారు. 40వ సారి అయ్యప్ప మాల దారణ చేసినట్లు ఆంథోనీ స్వామి తెలిపారు. అరటి భోదెలతో నిర్మించిన అయ్యప్ప మండపం ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వాములు పాల్గొన్నారు.




## రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ గురు వారం సాయంత్రం పట్టణంలోని పాత పశువుల సంత పక్కన ఉన్న గోల్కొండ గార్డెన్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఎమ్మెల్సీ, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పెదవల్లి చిన్నబాబు, పట్టణ మాజీ అధ్యక్షులు ఏవీఎం సుభాని, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ ఎంపీటీసి సభ్యులు తాళ్లూరి ప్రభుదాస్, గణపవరం మాజీ ఉపసర్పంచి షేక్ రహంతుల్లా, మాదం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లంకెలకూరపాడులో సందడిగా గడపగడపకు కార్యక్రమం

**250 గృహాల సందర్శన ప్రజల నుంచి విశేష స్పందన**

**ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించిన మంత్రి అంబటి**

**గడపగడపలో పాల్గొన్న పూర్వ శాసనసభ్యులు యర్రం, తదితర నాయకులు**



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లంకెలకూరపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సందడిగా సాగింది. మంగళ వారం 250 గృహాలను రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు స్వయంగా సందర్శించి ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ పుస్తకాన్ని అందించి గత నాలుగేళ్లుగా ఆయా కుటుంబాలకు అందిన పథకాలను ఆయన వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తక్షణం పరిష్కరిస్తున్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వృద్దులకు పింఛన్ల పంపిణీ, సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనతో నాయ కులకు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఒకటో తారీఖునే సూర్యోదయం కంటే ముందే వాలంటీర్ల సహకారంతో వృద్దులకు, వికలాంగులకు ఇంటి వద్దనే పెన్షన్ అందించడం పట్ల వారి సంతోషం వ్యక్త పరుస్తున్నారన్నారు. రాజకీయ జీవితంలో ఇది సంతృప్తి ఇచ్చే అంశం అని వివరించారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి స్వగ్రామమైన లంకెలకూరపాడు లో అంబటి కి, యర్రానికి ఘన స్వాగతం లభించింది. మంత్రితో పాటు యర్రం ఇంటింటికి తిరిగి స్థానికులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచి, ఎంపీటీసీ, మండల నాయ కులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

## అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగ తగలి వన్యప్రాణి మృతి

మాచర్ల, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం పిచ్చయ్యబావితండా సమీపంలో పంట పొలాలలో కి అడవి పందులు రాకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి వన్య ప్రాణి మృతి చెందినట్లు సమాచారం...? ఏ జంతువు అయినది ఇంత వరకు పక్కా సమాచారం రాలేదు. ఈ సంఘటన 4 రోజుల క్రితం జరిగినట్లుగా తెలుస్తుంది. గత 3 రోజుల నుండి అటవీశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఈ విషయంపై గుట్టుగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. పిచ్చయ్యబావితండాకు వెళ్ళి వన్యప్రాణి చనిపోయిన అంశంపై కూపి లాగినట్లు తెలిసింది. విద్యుత్ తీగలు తగలి చనిపోయిన వన్యప్రాణిని కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా సమీపలోని కొండపైకి తీసుకెళ్ళి దహనం చేసినట్లు తెలిసింది. అటవీశాఖ అధికారులు ఈ విషయాన్ని తెలు సుకొని సంఘటన స్థలానికి వెళ్ళి అస్థికలు, సంఘ టన స్థలంలో ఆధారాలను సేకరించినట్లు తెలిసింది. జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ఈ సంఘటనపై తీవ్రంగా విచారణ జరుపుతున్నారు. విలేఖరులకు మాత్రం ఏదో జంతువును చంపి దహనం చేసినట్లు ఏ జంతువు అయినది తెలియదని అస్థికలు సేకరించి ఫోరెన్సిక్ ల్యా బ్కు పంపుతున్నట్లు డిఎఫ్ ఓ రామచంద్రారావు తెలి పారు. ల్యాబ్ నుండి రిపోర్టులు వచ్చాక పూర్తి స్థాయి వివరాలు తెలుస్తాయని వివరించారు. చనిపోయిన జంతువు పెద్దపులిగా స్థానికులలో చర్చ జరుగుతుంది...?

## ఘనంగా శ్రీనివాసరావు జన్మదినోత్సవం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు బిజేపి నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు జన్మది నోత్సవ కార్యక్రమం మంగళవారం మాచర్ల పట్టణంలో ఘనంగా జరిగింది. ముందుగా శ్రీనివాసరావుకు పాత్రికేయ మిత్రులు, సన్నిహితులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఏర్పాటు చేసిన కేకును శ్రీనివాసరావు కత్తిరించి పాత్రికేయులకు తినిపించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్ : బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కె. కుమారస్వామి స్నేహితుడు దేవరపల్లి మరియదాసు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీలో సీనియర్ మేనేజర్ గా ప్రమోషన్ పొందినందుకు పట్టణంలోని అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ భాష, ఉపాధ్యక్షులు బట్టు సుందర జ్ఞానమ్మ, సంయుక్త కార్యదర్శి కత్తి చలమరాజు, కోశాధికారి కలివెల ప్రభుదాసు, ఎం. ప్రసాదరావు, కర్ర. చిన్న కోటేశ్వరరావు, చాగంటి. సురేష్, పేరుపోగు. సురేష్, చల్ల తిరుమలేశ్వర రావు, కర్ర. గిరిబాబు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటు నమోదు పట్ల అవగాహన కలిగించాలి



నరసరావుపేట, మేజర్‌న్యూస్ యువ మరి యు బావి ఓటర్లకు ఓటు నమోదు గురిం చి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎలక్షన్ రోల్ పరిశీలకులు శ్రీధర్ అన్నారు. . మంగళవారం స్పందన హాలులో సమీక్షా సమావేశం నిర్వహిం చారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకు మాట్లాడుతూ 1.1.2024 తేదీ నాటికి 18 సంవత్సరా లు నిండిన వారు ప్రతి ఒక్కరికి నూతన ఓటరుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఓటు నమోదు పై ఫారం -6, ఎలా భర్తీ చేశారు అడిగి తెలుసుకున్నారు, అలాగే ఫారం -7 మరణించిన ఓటును ఎలా తొలగించారు, అడిగి తెలుసు కున్నారు, ఫారం 8 కింద పేరులలో, చేర్పుల మార్పులలో పదో తరగతి సర్టిఫికె ట్ అర్హతగా గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి, పంచినామా నిర్వహించి ఓటర్ తొలగించాలని తెలిపారు. ఎక్కడ కూడా బలవంతంగా ఓట్లు తొలగించరాదని బిఎల్ఓ లను ఆదేశించారు. చనిపోయిన లేదా నియోజకవర్గాన్ని విడిచిపెట్టిన వ్యక్తులకు సంబంధించిన ఎంట్రీలను క్షుణ్ణంగా పరిశీలించి ఓట్లను తొలగించా లని తెలిపారు, పేర్లు చేర్చడం మరియు అభ్యంతరాలు క్లైములను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తాసిల్దార్లు, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధించబడిన సిగరెట్స్ పోలీసుల స్వాధీనం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ పట్టణం లో అక్రమంగా అనుమతులు లేని ప్రభు త్వం నిషేధించబడిన, ఆరోగ్యమునకు హానికరమైన సిగరెట్లను అమ్ముతున్నారని రాబడిన సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశముల మేరకు గుంటూరు రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ పి కె ఈశ్వర రావు పర్యవేక్షణలో మంగళవారం రోజున విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికా రులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పిడుగురాళ్ల పట్టణంలోని లలిత్ బాబు జనరల్ స్టోర్ లో తనిఖీ చేసి షాపులో నాన్ డ్యూటీ పెయిడ్ గూడ్స్ సిగరెట్లను అమ్ముతున్నట్లు గుర్తించి నారు. 1, గోల్డ్ విమల్ బ్రాండ్ బాక్స్ 43. 2,గోల్డ్ స్టేప్ బ్రాండ్ బాక్స్ 21. 3, గోల్డ్ స్టేప్ బ్రాండ్ పెద్ద సైజు బాక్స్ 5. 4, పారిస్ బ్రాండ్ 11. 5, గోల్డ్ విమల్ బ్రాండ్ పెద్ద సైజు బాక్స్ లు 3. మొత్తం 83 బాక్సుల విలువ రూ. 1,06,000/- గల సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని టి లలిత్ బాబు పైనా, నాన్ డ్యూటీ పెయిడ్ గూడ్స్ ను సిగరెట్లను సప్లై చేసిన డి రమేష్ పైన సిగరెట్లు, పొగాకు, పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సెక్షన్ 20 (2) క్రింద పిడుగురాళ్ల టౌన్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయించవలసినదిగా స్థానిక వి ఆర్ ఓ ను విజిలెన్స్ అధికారులు ఆదేశించి నారు. పై తనిఖీల లో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక వీఆర్ ఓ, ఇతర సిబ్బంది పాల్గొనినారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత - స్వామి వివేకనంద



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ రామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మంగళవారం వెల్దుర్తి మండలం, ఉప్పల పాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రధానం చేసినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. రామకృష్ణ మిషన్ ను స్వామి వివేకానంద స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భముగా రామకృష్ణ మఠం రాజ మండ్రి వారి ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి సౌజన్యంతో మాచర్ల నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలో జాగృతి పోటీలు నిర్వహిం చినట్లు గోవిందరెడ్డి తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు అన్ని పాఠశాలలో బహుమతి ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులలో విద్యార్థి దశ నుండే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించు చుకోవాలని ముఖ్యంగా స్వామి వివేకనంద సాహిత్యాన్ని బాగా చదివి, ఆచరించి ఆయన కలలు కన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు గుండ్రకోట ప్రసాద్, ఈశ్వర రావు, శ్రీనివాసరావు, రోజ్ మేరీ మరియు సేవా సమితి సభ్యులు రిటైర్డు హెడ్ మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానం

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పియమ్ కె వి వై పథకం ద్వారా ఏపీఎస్-ఎస్డిసి ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో భాగంగా మాచర్ల పట్టణంలోని ఎస్ కె బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్ లో రెండు కొత్త కోర్సులను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డా. జె లక్ష్మికుమారి మంగళవారం తెలిపారు. కోర్సుల వివరములు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెంట్ కోర్సులని ఆమె తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీయువకులు డిసెంబర్ 25 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వయస్సు పరిమితి 18సం నుండి 35సం గలవారు ఎవరైనా ఎస్ కె బి ఆర్ డిగ్రీ కళాశాల యందు ధరఖాస్తు చేసుకోగలరని మరిన్ని వివరాల కొరకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆర్. కిరణ్ నాయక్ 7842747682 నంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

# క్షేత్రస్థాయిలో..అసంతృప్తిపై జ'గన్'..!!

- -జగనన్న సురక్షతో మళ్ళీ జనంలోకి
- -ఇప్పటికే గడపగడపలో ఎమ్మెల్యేలు
- -ప్రతి గడప డేటాను సేకరించిన వాలంటీర్లు
- -సచివాలయ పరిధిలో అన్నీ అంశాలను చూస్తున్న కన్వీనర్లు
- -ప్రభుత్వ పతకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రణాళిక




నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

ప్రత్యర్థులను బలహీన పరచాలంటే క్షేత్ర స్థాయి నుంచే బలంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్షేత్ర స్థాయిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గడపగడప కార్యక్రమాలతో పల్లె,పట్టణాల గడపను తొక్కుతున్న ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఇక నుంచి మళ్ళీ జగనన్న సురక్ష కార్యక్రమంతో మరింత బలంగా ముందుకు తీసుకెళుతున్నారు. 100 రోజులలో ఎన్నికలు వస్తున్నాయన్న సమాచారంతో నోటిఫికేషన్ వచ్చేంత వరకు ఏదో ఒక కార్యక్రమంతో నిత్యం ప్రజల్లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి తొలి వారం నుంచి ప్రజల్లోకి వెళ్ళేందుకు సిద్ధమవుతోన్న ముఖ్యమంత్రి జగన్ పర్యటనను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. ఈకార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు,గృహ సారథులతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 7 లక్షల మంది సైన్యం ఇంటింటికి వెళతారు. మండల కేంద్రాలలో క్యాంపులు నిర్వహిస్తారు. అదే విధంగా ఏవైన పథకాలు రాని వారిని గుర్తించి వారికి జనవరి నుంచి పథకాలు అందే విధంగా కార్యాచరణను సిద్ధం చేసినట్లు సమాచారం అందుతోంది.

ఇదిలావుండగా, ఇంత పెత్తున ప్రజల దగ్గరకు వెళ్ళే కార్యక్రమాలు ప్రత్యర్థి పార్టీలు నిర్వహించక పోవడంతో వైసిపికి ప్రజల్లో మైలేజి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.అదే విధంగా సమస్య పరిష్కారం కోసం ఇటు ప్రభుత్వ యంత్రాంగాన్ని..అటు పార్టీ యంత్రాంగాన్ని ఒకే సారి కదిలించడంతో పార్టీ జనంలోకి చొచ్చుకుని వెళుతుందన్న భావనను కల్పిస్తున్నారు.కాగా పాలక పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి వెళు తున్న నేపధ్యంలో ప్రత్యర్థి పార్టీల కేడర్ కూడా యోచనలో పడు అవకాశం ఉంది. ముఖ్యంగా కుటుంబం పెద్దను పరిగణలోకి తీసుకున్న వైసిపి అందుకు అనుగుణంగా పార్టీకి మద్దతు తెలిపే విధంగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.

**ఇప్పటికే ప్రతి ఇంటి డేటాను సేకరించిన వాలంటీర్లు:**

పల్నాడు జిల్లా ని ఏడు అసెంబ్లీ నియోజవర్గాలలోని మండలాలు, గ్రామాలలోని ప్రతి ఇంటి డేటాను ఇప్పటికే వాలంటీర్లు సేకరించారు. ఎవరి ఏ పథకాలు అందుతున్నాయి. ఎవరి అందకుండా పోయాయి.ఎందు ఆగాయి..కాంణాలు ఏమిటీ అనే అంశాలను సేకరించిన వాలంటీర్ల అందుకు అనుగుణంగా జనవరి నుంచి జరిగే కార్యక్రమాలలో అధికార యంత్రాంగం, నాయకులు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందరు కలిసి ఇంటింటి తిరుగుతుండటంతో వైసిపి ప్రభుత్వం పథకాల విషయంలో పగడ్బందీ చర్యలు తీసుకుంటుందన్న భావన ప్రజల్లో కలుగుతుంది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయి వరకు ఒకే సారి జరుగుతున్న ఈకార్యక్రమాన్ని డిజైన్ చేసిన ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయి నుంచే గురి పెట్టినట్లుగా భావిస్తున్నారు.

**అవస్తవాలు ఇస్తే వేటే:**

ఒక వైపు ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపధ్యంలో అర్హత ఉండి రాజకీయ కారణాలతో నిలిపి వేస్తేఅలాంటి వారిపై చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. అదే విధంగా పార్టీకి సంబంధించిన అంశాలను కూడా పరిగనలోకి తీసుకుం టున్న ముఖ్యమంత్రి ఇక నుంచి నేరుగా ఆయనే మాట్లాడే విధంగా చర్యలు తీసుకోబోతున్నారు. నియోజకవర్గం, మండలం,గ్రామాలలో పార్టీ స్థితిగతులను కూడా తెలుసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఇప్పటికే పీకే టీం ద్వార అన్నఈ విషయాలను సేకరించిన వైసిపి అధిష్టానం కార్యకర్తల నుంచి కూడా వివరాలు తీసుకుంటుంది.అదే విధంగా రోజువారీగా జరిగే కార్యక్రమాలను జిల్లా కేంద్రాలకు పంపిస్తున్నారు.దానిని కూడా పరిగణలోకి తీసుకుంటున్న వైసిపి అధినేత జగన్ నియోజకవర్గంలో పార్టీ పట్ల, ప్రజల్లో అనుకూలత లేనప్పటికీ ఉన్నట్లుగా నివేధికలు ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని కూడా జగన్ హెచ్చరించారు.

**విజయావకాశాలపై సందిగ్ధత ఉన్న నేతలపై వేటు:**

ఒక వైపు కార్యక్రమాలతో ప్రభుత్వం దూసుకెళుతున్న నేపధ్యంలో ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యే విజయం విషయంలో దోబూచులాట ఉంటే అలాంటి నేతల స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని వైసిపి అధిష్టానం చర్యలు తీసుకోవాలని భావిస్తుంది. ఈతరుణంలో ప్రభుత్వ కార్యక్రమాలతో తమ మైలేజి పెంచుకుని సీటు విషయంలో సుస్థిర స్థానం చేసుకునే విధంగా కొందరు ఎమ్మెల్యేలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈతరుణంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భారీగా పాల్గొని ప్రజల్లో మంచి నేతగా ఎదగాలని చూస్తున్నారు.

ఏది ఏమైనా వైసిపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలంటే క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడంతో పాటుగా ఎన్నికలు అయోయేంత వరకు పార్టీ శ్రేణులను కదన రంగంలోనే ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

---

**ఏపిపిఎస్సి గ్రూప్-2 ప్రిలిమ్స్ (ఫిబ్రవరి 25, 2024)**

# ఫ్రెషర్స్..ప్రిలిమ్స్‌పై మాత్రమే ఫోకస్ పెట్టండి

ఏ.పి.పి.ఎస్.సి. గ్రూప్-1, గ్రూప్-2 ప్రకటనలు గత సంచికలో మనం చెప్పుకున్నట్లు వెంటవెంటనే వెలువడ్డాయి. ఇది ఉద్యోగార్థులు ఆశించినదే అయినా గ్రూప్-1 ప్రకటనకు చెంది సిలబస్, స్కీంలో మార్పులు లేకపోవడం ఒకింత బాధాకరమయిన అంశం. ఎలక్షన్ కాబట్టి సమయం చాలదు. తెలంగాణా ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి రెండు నోటిఫికేషన్లు ఒకేసారి వచ్చేసాయి.

సరే..!, ఏదయితేనేం, గత ఐదేళ్ళుగా ఎదురుచూసిన గ్రూప్-2 నోటిఫికేషన్ వచ్చేసింది. దీనితో ఫిబ్రవరి 25కి ప్రిపరేషన్‌లో రీచ్ కాగలమా..? అన్న సందేహం ఉద్యోగార్థుల్లో మొదలయింది. ముఖ్యంగా ఫ్రెషర్స్ (ఇంతకు ముందు అసలు రాయకుండా, ఇప్పుడు రాయబోతున్నవారు)లో ఆందోళన నెలకొని ఉంది. ఈ రెండున్నర నెలల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ క్రాక్ చేయ గలమా? గట్టిగా కూర్చుంటే, ప్రిపరేషన్ చేస్తే లక్ష్యానికి రీచ్ కాగలమా? ఇదీ ఫ్రెషర్స్‌లోని సందేహం. అయితే ఈ ఆర్టికల్ ద్వారా ఫ్రెషర్స్‌లోని ఆందోళనను చాలా మేరకు తీర్చడానికి ప్రయత్నం చేస్తాను.

ముందుగా మీరు ప్రిపేర్ అవుతున్న దానిమీదే పూర్తి ధ్యానం పెట్టి సమయం పెట్టాలి. ఈ ప్రిపరేషన్‌ని మీ జీవితానికి పునాది అనుకోవాలి. ఈ రెండున్నర నెలలు అసలు వేరే వేరే కార్యక్రమాలను పెట్టుకోకూడదు. మనకు సంబంధం లేని వాటిలో అస్సలు జొరబడ కూడదు. అవసరానికి మించి ఎక్కువ మాట్లాడకూడదు. ఎదుటివారి గురించి తప్పుగా ఆలోచించకూడదు. శారీరక, మానసిక శుద్ధి అవసరం.

రెండోది, ఫ్రెషర్స్ చేయవలసిన పని ప్రిలిమ్స్‌కి మాత్రమే ప్రిపేర్ కావాలి. సరిగ్గా ఉన్న ఈ రెండున్నర నెలల్లో మీరు ప్రిలిమ్స్‌కి మాత్రమే ప్రిపేర్ కాగలరు. మెయిన్స్ ఇప్పుడు అస్సలు వద్దు. సమయం చాలదు. మీకు ఎటూ మెయిన్స్ ఎలక్షన్ తర్వాత ఉంటుంది. కనుక ప్రిలిమ్స్ తరువాత మెయిన్స్‌కి మీరు కనీసంలో కనీసం మూడు నెలల సమయం ఉంటుంది. కనుక ఫ్రెషర్స్.... ప్రిలిమ్స్‌ని గట్టెక్కడానికి మాత్రమే సమయం కేటాయించండి.

**ప్రిలిమ్స్‌లో ఐదే సబ్జెక్టులు**

ప్రిలిమ్స్‌లో ఐదే ఐదు సబ్జెక్టులున్నాయి. ప్రిలిమ్స్ సబ్జెక్టులు ఇండియన్ హిస్టరీ మరియు జాగ్రఫీ మొత్తం (సౌరమండలము నుండి భారత, ఎ.పి. జాగ్రఫీ అంతాను). కొత్తగా ఇండియన్ సొసైటీ, మెంటల్ ఎబిలిటీ, కరంట్ ఎఫైర్స్. ఐదు సబ్జెక్టులు. ఒక్కో సబ్జెక్టుకి 30 మార్కులు. మొత్తంగా 150 మార్కులు మరియు 1/3 నెగెటివ్ మార్కు కూడా ఉంది.

**ప్రిలిమ్స్ టైమ్ టేబుల్ :**

ఐదు సబ్జెక్టులకి గాను ఒక్కో సబ్జెక్టుకి ఇప్పటినుండీ 15 రోజుల సమయం వస్తుంది. ఎనఫ్. మీరు సక్రమం గా ఫోకస్ పెట్టగలిగితే చాలు. అయితే మాగ్జిమమ్ మీరు ఈ 75 రోజుల్లో ఈ ప్రిపరేషన్ తప్ప ఇంక ప్రిపరేషన్ చేయకూడదు. గుర్తుపెట్టుకోండి. గట్టిగా చెప్పనా, ఇండియన్ సొసైటీకి 10 రోజులు చాలు. ఇక్కడ మిగిలే ఐదు రోజులు జాగ్రఫీకి పెట్టండి. మరి ప్లాన్ ఇది. ఓకేనా! ప్రిపరేషన్ చేస్తున్నంతసేపు దానిపైనే గట్టిగా ఫోకస్ పెట్టాలి. మీ ఫోకస్ ప్రిలిమ్స్ పైననే ఉండాలి.

**ప్రిలిమ్స్‌లో ఏం చదవకూడదు?:**

ఇక్కడ మనం ఏ.పి.పి.ఎస్.సి.ని అభినందించి తీరాలి. ఎందుకంటే ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ సిలబస్‌లో పదేపదే రిపీట్ కాకుండా దేనికదే చక్కగా రూపొందించారు. ఉదాహరణకు ఇండియన్ హిస్టరీ తీసుకోండి ముఖ్యమయిన టాపిక్స్ మాత్రమే సిలబస్‌లో ఉంది. చాలా చాలా టాపిక్స్‌లో లేవు. నేను దానికి సంబంధించి యూట్యూబ్ వీడియోలు చేసాను. చూడండి. (హిస్టరీ రఫీసార్ అని బ్రౌజ్ చేయండి). ఈ విధంగా మిగిలిన ప్రిలిమ్స్ సబ్జెక్టులలో కూడా అన్నీ లేవు. జాగ్రఫీలో కూడా అన్నీ లేవు. సిలబస్ దగ్గర పెట్టుకొని మీ వద్ద గల మెటీరియల్‌ని చూసుకుంటూ టిక్కు పెట్టు కుంటూ వెళ్లండి. సిలబస్‌లో ఏవి ఉన్నాయో అవి చదవండి. సమయం కలసి వస్తుంది. ఎంతగా అంటే ఒక్క సబ్జెక్టునకు 10 రోజులు చాలు. అయినా మనవద్ద సబ్జెక్టుకు వచ్చి 15 రోజులు ఉన్నాయి.

**కరెంటు అఫైర్స్ మాటేమిటి? :**

ప్రిలిమ్స్ ఎగ్జాం ఓ.ఎమ్.ఆర్. కాబట్టి అంటే ఆఫ్‌లైన్ కాబట్టి ఎగ్జాం డేట్‌కి ముందు ఓ 15 రోజులు వదిలిపెట్టి బ్యాక్ ఎనిమిది నెలలు వెళ్లండి. ఒక సంవత్సరం అవసరం లేదు. నేటి కరెంట్ ఎఫైర్ రేపటికి జి.కె. కింద మారిపోతుంది. కానీ కరెంట్ అఫైర్స్‌లో కూడా ఎసర్షన్, రీజనింగ్ నమూనాలో సబ్జెక్టులను అడిగినట్లు అడుగుతున్నారు. కనుక ఒక్కో కరెంట్ అఫైర్ పై సమగ్ర సమాచారం మీవద్ద ఉండాలి. మనం కరెంట్ అఫైర్స్ ఎంత ప్రిపేర్ అయినప్పటికీ ఎగ్జాంలో కొత్తవే అడుగుతున్నారు. కనుక కొద్దిగా సీరియస్ అవ్వండి. 30 కరంట్ అఫైర్ ప్రశ్నలకు కనీసంలో కనీసం 22 ప్రశ్నలకన్నా కరెక్టుగా ఆన్సర్లు పెట్టే మార్గమేదో ఆలోచించండి.

**ఆన్‌లైన్ క్లాసులు & బుక్స్ :**

ఈ షార్ట్ పిరియడ్‌లో గట్టెక్కడానికి కె.జి.హెచ్. ఆన్‌లైన్ యాప్ క్లాసులు తీసుకోండి. అలానే సోది లేకుండా సూటిగా, స్పష్టంగా రాసి ఉన్న బుక్స్‌ని కొని చదవండి. పెద్దపెద్ద బౌండ్ వాల్యూమ్స్ వద్దు. సిల బస్‌లో ఏమున్నదో అవి కవర్ అయిన బుక్స్ చదవగలరు.

తెల్లవారుజామున 4 గంటలకి లేచి ఫ్రెష్‌గా 6 గంటల వరకు ఆన్‌లైన్ క్లాసులు వినండి, చూడండి. నాలుగు గంటల ప్రాంతం అంటే బ్రాహ్మీ ముహూర్తం. ఈ ముహూర్తంలో ప్రకృతి మీకు సహకరిస్తుంది. మీరు జాబ్ కొట్టాలంటే మీరు మీకో మేథో సామ్రాజ్యాన్ని నిర్మించుకోండి. అది ఎంతటి దంటే మీ సామ్రాజ్యానికి మీరే రాజు, మంత్రి. వేరెవరికీ ప్రవేశం నిషిద్ధం.

# సమస్యలకు నిలయంగా ఆదర్శ కాలనీ



**ట్రస్ట్ ద్వారా 1200 కుటుంబాలకు ఉచిత హెల్త్ కార్డ్స్ అందజేస్తాం**

**ఆదర్శకాలనీ వాసులకు 24 గంటలు పల్నాడు హాస్పిటల్స్ అందుబాటులో ఉంటుంది**

**వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకోవడం కాదు.. కోటి పెట్టి కాలనీలోని సమస్యలు పరిష్కరించండి**

**వచ్చే ఎన్నికల్లో అన్నయ్య శ్రీనివాసరావుని ఆశీర్వదించండి**

**ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తాం**

**పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ప్రకటన**





పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: సమస్యలకు నిలయంగా ఆదర్శ కాలనీ మారిందని పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండిపడ్డారు. పిడుగురాళ్ల లోని ఆదర్శ కాలనీలో మంగళవారం మీ కోసం – మీ చింతలపూడి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లు లేవని, నీటి సౌకర్యం లేదని, వీధి లైట్లు, మరుగుదొడ్లు లేవని, అంగన్వాడీ కేంద్రం లేదని, రేషన్ వాహనం రావడం లేదని, ఒకవేళ వచ్చినా రేషన్ ఇవ్వకుండా డబ్బులు ఇస్తున్నారని, పోలేరమ్మ గుడికి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని, ఆధార్ కార్డ్స్ లేవని, ప్లాట్స్, పట్టాలు ఇస్తామని చెప్పి డబ్బులు దండుకుంటున్నారని, సొంతిళ్లు లేవని తదితర సమస్యలను కాలనీ ప్రజలు డాక్టర్ అశోక్‌కు చెప్పుకొచ్చారు. అనంతరం డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, అన్నయ్య చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో ఆదర్శ కాలనీలోని 1200 కుటుంబాలకు నేటి నుండి హెల్త్ కార్డ్స్ పంపిణీ చేస్తామని తద్వారా పల్నాడు హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం, మందులు, ఆపరేషన్లు తదితరం అందిస్తామని చెప్పారు. మూడు వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకోవడం కాదని .. రూ.కోటి పెట్టి కాలనీలో ప్రస్తుతం వున్న సమస్యలు పరిష్కరించండని వైసీపీ ఎమ్మెల్యే ని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో అన్నయ్య శ్రీనివాసరావు ఎన్నికల్లో నిలబడుతున్నారని ఆయన్ను ఆశీర్వదించాలని కాలనీ వాసులను కోరారు. గెలిస్తే ఎల్ కే జి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులకు, యువతులకు 10 వ తరగతి నుండి డిగ్రీ వరకు ఉచిత విద్య చెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక ఉచిత వైద్యం తమ చేతిలోనే ఉంటుందని వెల్లడించారు. పాలకులను సమస్యలపై ప్రశ్నించండని పిలుపునిచ్చారు. తదనంతరం క్రైస్తవ ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రసంగించారు.

# తొమ్మిదో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె





పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళ వారం బంగ్లా సెంటర్ నందు అంగన్వాడి దీక్ష శిబిరం 8వ రోజు సందర్భంగా అంగన్వాడీలు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పాల్గొని మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారి సమస్యలు పరిష్కారం కావడం కోసం ఏమాత్రం కృషి చేయట్లేదని, దాని ఫలితాన్ని రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటాడని ఆయన ఎద్దేవా చేశారు. సమ్మెకు ఏఐటి యుసి నాయకులు జె.కృష్ణనాయక్, భారత్ బచావో జిల్లా కన్వీనర్ కోలా నవజ్యోతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమని, వర్కర్స్ శివరంజని,సుజాత, వెంకటరమణ, సువర్ణ రాణి, శోభారాణి, జయశ్రీ, శివకుమారి, కవిత, భవాని, రమిజిను, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేటలో...**

సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగ న్వాడల నిరవధిక సమ్మె మంగళ వారం నాటికి తొమ్మిదో రోజుకి చేరింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పండరీ పురంలో రెండవ లైన్‌లో గల సిఐటియు కార్యాలయం నుంచి ఎన్ ఆర్ టి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంట వార్పు కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు జి.సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు జి.సావిత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ పెరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ జీతం ఇస్తానని మాట తప్పరన్నారు. సచివాలయ ఉద్యోగస్తులు కార్య దర్శులు తదితరుల ద్వారా అంగన్వాడీ కేంద్రంల తాళాలు పగుల కొట్టడం అన్యాయమని ఈ తాళాలు పగుల గొట్టిన వారిని వెంటనే అరెస్టులు చేయాలన్నారు. అంతే కాకుండా ఈ అంగన్వాడీలను చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సెక్టార్లు లీడర్లు ఏ.పద్మ, పార్వతి, అంగన్వాడీలు, హెల్పర్లు, ఆయాలు, అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక నాయకులు తీయగూర ప్రతాపరెడ్డి, వ్యవసాయ కార్మిక సం ఘం డివిజన్ అధ్యక్షులు సాతులూరి లూథర్, చిలకలూరిపేట పట్టణ రిక్షావర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.కోటానాయక్, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.భారతి., ఏఐటీ యూసీ నాయకులు ఏలూరు రామారావు, అఖిల భారత మహిళా సమాఖ్య కార్యదర్శి చేరుకుపల్లి విజయ నిర్మల తదితరులు పాల్గొని తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## పిడుగురాళ్లలో నిషేధించబడిన
# సిగరెట్స్ స్వాధీనం

### వాటి విలువ రూ.1.6లక్షలు

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: పిడుగురాళ్లలో అక్రమంగా అనుమతులు లేని (టాక్స్ చెల్లించబడని) నిషేదించబడిన సిగరెట్లను ఎస్ ఈ బి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరోగ్యమునకు హానికరమైన సిగరెట్లను అమ్ముచున్నారన్న సమాచారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశముల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వ రరావు పర్యవేక్షణలో మంగళవారం విజిలెన్సు ఎన్ఫోర్సుమెంట్ అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి దాడులు నిర్వహించారు. పట్టణంలోని లలిత్ బాబు జనరల్ స్టోర్‌లో తనిఖీ చేశారు.షాపులో నాన్ డ్యూటీ పెయిడ్ గూడ్స్ సిగరెట్లను అమ్ముతున్నట్లు గుర్తించారు.

"గోల్డ్ విమల్" బ్రాండ్ 43 ,"గోల్డ్ స్టెప్" బ్రాండ్ 21, "గోల్డ్ స్టెప్" బ్రాండ్ 5, (పారిస్ బ్రాండ్" 11 (5), "గోల్డ్ విమల్" బ్రాండ 3, మొత్తం 83 Outer Boxes విలువ రూ. 1,06,000/- గల సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని టి. లలిత్ బాబు పై నాన్ డ్యూటీ పెయిడ్ గూడ్స్ సిగరెట్లను సప్లై చేసిన డి.రమేశ్ పై సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ చట్టం 2003 సెక్షన్ 20 (2) క్రింద పిడుగురాళ్ల టౌన్ పోలీస్‌స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయించవలసినదిగా స్థానిక వీఆర్వోను విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీనివాసులురెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సేంద్రీయ వ్యవసాయం భూమిని సారవంతం చేస్తుంది



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలం లోని నాగులవరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎకరం పొలాన్నిజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కే సాయి మార్కొండారెడ్డి సందర్శించటం జరిగినది .అనంతరము ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేసినగులాబీ పూల తోట, బంతిపూల తోటలను, మిర్చి పంటను తిరిగి పరిశీలించారు. అనంతరము సచివాలయంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల సమస్యల గురించి తెలుసుకొనటం జరిగినది. రైతులకు వ్యవసాయనికి సంబంధించిన సలహాలు ఇచ్చి రైతు భరోసా ఈక్రాపు ఈకేవైసీలను గురించి వివరించుట జరిగినది. కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ప్రవేశపెట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ స్కీమ్స్ రైతులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, ఏవో లక్ష్మారెడ్డి, కొత్తపెల్లి సర్పంచ్ ఓరుగంటి చిన్న, మాజీ మార్కెటింగ్ ఎట్ డైరెక్టర్ అయినం శ్రీనివాసరావు, వి.ఏ మల్లికార్జునరావు, కొప్పునూరు బి.ఎ పాల్గొన్నారు.